## పాఠం 1

# ప్రవక్త వ్యభిచారిణిని వివాహమాడడం

## (హోషేయ 1)

దేవుడు తన ప్రవక్త ద్వారా తన ప్రజలకు ఇవ్వాలనుకున్న సందేశాన్ని తెలియజేసేందుకు హోషేయ మొదట వచనాలను సిద్దం చేశాడు.

### ప్రవక్త యొద్దకు దేవుని వాక్యం (1:1)

> 1ఉజ్జియా, యోతాము, ఆహాజు హిజ్కియా అను యూదా రాజుల దినములలోను, యెహోయాషు కుమారుడైన యరొబాము అను ఇశ్రాయేల రాజు దినములలోను బెయేరి కుమారుడైన హోషేయకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు.

ఇతర ప్రవచన గ్రంథాల్లానే ఈ గ్రంథం కూడ ప్రవక్త గురించి అలాగే ప్రత్యక్షమైన యెహోవా వాక్కు గురించి తెలియజేస్తూ ఆరంభమవుతుంది. ఈ ప్రవక్త "హోషేయ" అతని పేరుకు "రక్షణ" లేదా "దేవుడే రక్షణ" అని అర్థం. ఇతడు బెయేరి కుమారుడుగా చెప్పబడ్డాడు.

పేర్కొనబడిన రాజులు క్రీ.పూ. 8వ శతాబ్దం ద్వితీమార్ధంలోని వారు. యూదాకు చెందిన నలుగురు రాజుల గురించి ఇయ్యబడడం ఒక ప్రధాన విషయం. హోషేయ యొక్క ప్రవచనం ప్రాథమికంగా ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు కోసమే అయినా, అతడు తన ప్రవచనంలో యూదాను ఎన్నోసార్లు ప్రస్తావించాడు. అంటే, తన ప్రవచనం, సందేశం ఇశ్రాయేలు వారికి మాత్రమే గాక యూదా వారికి కూడ సంబంధించినది అని ఇది తెలియజేస్తుంది.[1]

### హోషేయ గోమెరును వివాహమాడడం మరియు వారి సంతానం (1:2–9)

#### వారి వివాహం మరియు మొదటి సంతానం (1:2–5)

> 2మొదటి యెహోవా హోషేయ ద్వారా ఈ మాట సెలవిచ్చెను – జనులు యెహోవాను విసర్జించి బహుగా వ్యభిచరించియున్నారు గనుక నీవు పోయి, వ్యభిచారము చేయు స్త్రీని పెండ్లాడి, వ్యభిచారమువల్ల పుట్టిన పిల్లలను తీసుకొనుము అని ఆయన హోషేయకు ఆజ్ఞ ఇచ్చెను. 3కాబట్టి అతడుపోయి దిబ్లయీము కుమార్తెయైన గోమెరును పెండ్లి చేసుకొనెను. ఆమె గర్భవతియై అతనికొక కుమారుని కనగా. 4యెహోవా అతనితో ఈలాగు సెలవిచ్చెను – ఇతనికి యెజ్రెయేలని పేరు పెట్టుము. యెజ్రెయేలులో యెహూ ఇంటివారు కలుగుజేసుకొనిన రక్త దోషమును బట్టి ఇక కొంత కాలమునకు నేను వారిని శిక్షింతును. ఇశ్రాయేలు వారికి రాజ్యముండకుండ తీసివేతును. 5ఆ దినమున నేను యెజ్రెయేలు లోయలో ఇశ్రాయేలు వారి విల్లును విరుతును.

దేవుడు మొదట హోషేయతో మాట్లాడినప్పుడు "వ్యభిచారము చేయు స్త్రీని" పెండ్లాడుమని

చెప్పాడు (1:2).[2] అనేక మంది వ్యాఖ్యానకర్తలు ఈ ఆలోచన సరికాదంటారు. ప్రవక్త ఒక వేశ్యను వివాహమాడడం ఎంతో పాపం అంటుంటారు.[3] కాబట్టి వారు ఈ వాక్య భాగాన్ని వివరిస్తూ, ఎప్పటికైనా ఒకానొక రోజున వ్యభిచారంలోకి దిగే అమ్మాయిని పెండ్లి చేసుకొమ్మని దేవుడు హోషేయకు చెప్పాడని[4] లేదా ఆనాటి ఇశ్రాయేలు వారిలో భిన్నంగా ఉండే స్త్రీని వివాహమాడుమని చెప్పాడని[5] వ్యాఖ్యానిస్తుంటారు. దేశం ఆత్మీయ వ్యభిచారంలో ఉంది. కాబట్టి హోషేయ ఒక వేశ్యనే వివాహమాడల్సి వచ్చింది. ఏది ఏమైనా, వాక్యంలోనున్న స్పష్టమైన అర్థాన్నే మనం తీసుకోవాలి. వేశ్యను వివాహమాడకూడదని ధర్మశాస్త్రంలో విధి ఏదీ లేదు. అయితే యాజకుడు వేశ్యను వివాహమాడకూడదని వ్రాయబడింది (లేవీయకాండము 21:7, 13, 14), కానీ హోషేయ యాజకుడు కాదు.[6] దేవుడు ఉద్దేశపూర్వకంగానే అటువంటి స్త్రీనీ (లేదా తరువాతి కాలంలో అలా ఉండబోయే స్త్రీనీ) వివాహమాడాలని హోషేయకు చెప్పాడు.

హోషేయ ఎందుకు వ్యభిచారిణిని వివాహమాడాల్సి వచ్చింది? దేవుడే ఒక సత్యాన్ని చెప్తున్నాడు "జనులు[7] యెహోవాను విసర్జించి బహుగా వ్యభిచరించియున్నారు" (1:2). మొదట నుంచి కూడా దేవునితో ప్రజలకు గల సంబంధాన్ని చూపించేలా ఒక దృశ్య నాథంలా హోషేయ జీవించాలని దేవుడు అనుకున్నాడు. హోషేయ వేశ్యను వివాహమాడడం అనేది విశ్వాసఘాతుకులైన తన ప్రజలతో దేవునికి గల సంబంధాన్ని చూపించేదిగా ఉంది.

దేవుని ఆజ్ఞను బట్టి హోషేయ "దిబ్లయీము కుమార్తెయైన" (1:3) గోమెరును వివాహమాడాడు. ఆమె అతనికి ఒక కుమారుడుని కన్నది. దేవుని ఆజ్ఞను బట్టి అతడు ఆ కుమారునికి "యెహోవా విత్తును" లేదా "యెహోవా వెదజల్లును"[8] అను అర్థమిచ్చును. "యెజ్రెయేలు" అన్న పేరును పెట్టాడు. ఇశ్రాయేలీయులు ఆ పేరును విన్నప్పుడు వారికి ఏం గుర్తుకు వస్తుంది? "యెజ్రెయేలు" లోయ "గలిలయ మరియు సమరయలను వేరు చేసే ఒక లోయ."[9] యెజ్రెయేలు లోయ ఎన్నో యుద్ధాలకు, ఎన్నో రక్తపాతాలకు సాక్ష్యంగా నిలిచింది. ఈ లోయలోనే యెహూ ఇశ్రాయేలు మరియు యూదా రాజుల్ని, వారి సంతతివారిని, బయలు దేవతా అనుచరుల్ని నరికి చంపాడు (2 రాజులు 9:16-37). అహాబు ఇంటివారు మరియు బయలు దేవతారాధికులపై తన ఉగ్రతను చూపించేందుకు దేవుడు యెహూను ఎన్నుకున్నాడు. అయితే యెహూ దేవుని ఉగ్రత పరిధుల్ని దాటి దేవుడు అనుకున్న దానికంటే ఎక్కువ రక్తపాతం జరిగించాడు. ఆ విధంగా, యెహూ దేవుని పనినే ఆరంభించినా, మరింత రక్తపాతం జరిగించడం ద్వారా దేవున్ని సంతోషపర్చలేదు. దేవుడు తన ప్రతినిధులుగా ఉండేందుకు ఎంచుకున్న వారు పాపం చేసినా ఉపేక్షించడు.

ఈ ప్రవచన నేపథ్యంలో, "యెజ్రెయేలు" అన్నది "అక్రమ దోషాన్ని" సూచిస్తుంది.[10] మరో మాటలో చెప్పాలంటే, హోషేయ యొక్క మొదటి కుమారుని పేరుకు అర్థము, "దేవుడు యెహూ ఇంటివారిని శిక్షిస్తాడు." "ఇశ్రాయేలు రాజ్యము అంతమవుతుంది" మరియు "యెజ్రెయేలు లోయలో ఇశ్రాయేలు వారి విల్లు [అధికారం నశింపజేయడం] విరువబడుతుంది" (1:4, 5).

### వారి మిగతా ఇద్దరు సంతానం (1:6-9)

> [6]పిమ్మట ఆమె మరల గర్భవతియై కుమార్తెను కనగా యెహోవా అతనికి సెలవిచ్చినదేమనగా – దీనికి లోరూహామా అనగా జాలినొందనిది అని పేరు పెట్టుము; ఇక మీదట నేను ఇశ్రాయేలు వారిని క్షమించను. వారి యెడల జాలిపడను. [7]అయితే యూదా వారి యెడల జాలిపడి, విల్లు, ఖడ్గము యుద్ధము గుఱ్ఱములు రౌతులు అనువాటి చేత కాక తమ దేవుడైన యెహోవా చేతనే వారిని రక్షింతును.

> [8]లోరుహామా (జాలినొందనిది) పాలు విడచిన తరువాత తల్లి గర్భవతియై కుమారుని కనినప్పుడు [9]యెహోవా ప్రవక్తకు సెలవిచ్చినదేమనగా–మీరు నా జనులు కారు నేను మీకు దేవుడనైయుందును గనుక లోఅమ్మీ (నా జనము కాదని) ఇతనికి పేరు పెట్టుము.

గోమెరుకు వారి ఇద్దరు సంతానం కలిగారు వారి పేర్లు దేవుడే పెట్టాడు: కుమార్తెకు లోరూహామా (1:6) అని పేరు పెట్టబడింది. దీనికి "జాలినొందనిది" అని అర్థం, మరియొక కుమారునికి "లోఅమ్మీ" (1:9) అని పేరుపెట్టబడింది. దీనికి (నా జనము కాదు) అని అర్థం. దేవుడు హోషేయ ద్వారా తెలియజెప్పాలనుకున్న సందేశాన్ని ఈ పిల్లల పేర్లు ద్వారా తెలియజేస్తున్నాడు:

"యెజ్రెయేలు" – ప్రజలు విమర్శింపబడి శిక్షింపబడుతారు
"లోరూహామా" – దేవుడు ఇక మీదట ఇశ్రాయేలు మీద కనికరం చూపడు
"లోఅమ్మీ" – ఇశ్రాయేలు వారు తన ప్రజలు కాకుండా, తాను వారికి దేవుడుగా నుండకుండా దేవుడు వారిని తృణీకరిస్తాడు.

తన ప్రజలైన యూదా వారిని "దేవుడు విల్లు, ఖడ్గము, గుఱ్ఱములు, యుద్ధముల చేత" కాకుండా తన చేతనే రక్షిస్తానని దేవుడు స్పష్టం చేశాడు (1:7). నిజానికి అనేక మార్లు దేవుడు ఆపదలోనున్న తన ప్రజలను ఎటువంటి ఆయుధాలు వాడకుండానే రక్షించాడు (2 రాజులు 19:35, 36లో దేవుడు సన్హెరీబు యొక్క గొప్పసైన్యాన్ని కొట్టిన విధంగా). ఇక్కడ దేవుడు ఒక ప్రాథమిక సూత్రాన్ని స్పష్టం చేస్తున్నాడు. ఆయన తన ఉద్దేశాలను నెరవేర్చేందుకు ఏ విధమైన మానవ సహాయం లేకుండగానే పూర్తి చేయగలడు (కొన్ని మార్లు అందుకు మనలను వినియోగిస్తాడు). దేవుని ప్రజలు దేవునిపై గాకుండా ఆయుధానంతటి పైనే నమ్మికయుంచారు.

### నిరీక్షణా వాక్కు (1:10, 11)

> [10]ఇశ్రాయేలీయుల జనసంఖ్య అమితమై లెక్కలేని సముద్రపు ఇసుకంత విస్తారమగును; ఏ స్థలమందు – మీరు నా జనులు కారన్న మాట జనులు వారితో చెప్పుదురో ఆ స్థలముననే – మీరు జీవముగల దేవుని కుమారులైయున్నారని వారితో చెప్పుదురు. [11]యూదావారును ఇశ్రాయేలువారును ఏకముగా కూడుకొని, తమపైన నొకనినే ప్రధానుని నియమించుకొని తామున్న దేశములో నుండి బయలుదేరుదురు; ఆ యెజ్రెయేలు దినము మహా ప్రభావముగల దినముగానుండును.

హోషేయ ప్రకటించిన శిక్ష అందరికీ అయినా గానీ, దీని వెనువెంటనే నిరీక్షణా వాక్కును కూడా ప్రకటించాడు. దేవుడు తన ప్రజలను శిక్షించి సరిచేసిన తరువాత వారిని

మరలా చేర్చుకుంటాడు. ఆయనలా చేయడం ద్వారా దేవుని శిక్షా ఫలితం కనబడుతుంది. కొంతకాలం ఇశ్రాయేలు "జాలినొందకపోయినా," తరువాతి కాలంలో వారు "అమిత్తమై లెక్కలేని సముద్రపు ఇసుకంత విస్తారమవుతారు" (వారి పితరులకు దేవుడిచ్చిన వాగ్దానం వలె చూడండి ఆదికాండము 12:3; 15:5; 22:18; 26:4; 28:14). దేవుడు మరోసారి ఇశ్రాయేలు మీద జాలిపడతాడు. ఆయన ఇశ్రాయేలును విడనాడేందుకు సంకల్పించినా, వారి నుండి వైదోలగి వారు "నా జనులుకారు" అని చెప్పినా, తరువాత ఆయన వారి వైపు తిరిగి వారిని మరలా "నా ప్రజలు" అని పిలుస్తాడు (చూడు 2:1). నిజానికి ఒకరోజు వారిని "జీవముగల దేవుని కుమారులైయున్నారు" అని పిలువబోతున్నారు (1:10) – ఇది "నా ప్రజలు" అన్న మాట కంటే మరింత వ్యక్తిగత అనుబంధాన్ని తెలిపేమాట. ఇశ్రాయేలు యూదా వారు చెరలో "నాటబడిన" తరువాత శేష ప్రజలు తిరిగి వెనక్కు వస్తారు. వారి పితరులకు సంబంధం ఏర్పడినప్పుడు అది గొప్ప సందర్భం అవుతుంది. ఇదే "యెజ్రెయేలు దీనంగా" చెప్పబడింది (1:11).

ఈ వాగ్దానాల నెరవేర్పు యూదులు బబులోను చెరనుండి తిరిగి రావడానికి సంబంధించి యున్నాయి. ఈ సమయంలో యూదులు మరలా దేవుని ప్రజలుగా పిలువబడతారు. ఉత్తర రాజ్యపు శేష కుటుంబాలతో కలిసి వారందరు ఒకే దేశంగా ఉంటారు (ఉదహరణకు చూడండి 1 దినవృత్తాంతములు 9:3; 2 దినవృత్తాంతములు 30:11, 18; 34:6, 7, 9; 35:18).[12] వారి పితరులకు దేవుడు వాగ్దానం చేసిన దేశాన్ని స్వతంత్రించుకుని వారు అసంఖ్యాకంగా వృద్ధిచెందుతారు.[13]

## అన్వయింపు
## హోషేయ 1

### పోల్చబడిన రెండు సంబంధాలు

హోషేయ, గోమెరుల సంబంధానికి మరియు దేవుడు మరియు ఇశ్రాయేలీయుల మధ్య సంబంధానికి గల పోలికలను జాన్ టి. విల్లిస్ అందిస్తున్నారు: (1) హోషేయ గోమెరును వివాహమాడినట్లే, దేవుడు కూడా ఇశ్రాయేలును ఐగుప్తునుండి విడిపించి నడిపించినప్పుడు వివాహమాడాడు (చూడండి 12:9; 13:4, 5). (2) గోమెరు హోషేయను విడిచిపోయినట్లే. ఇశ్రాయేలు దేవున్ని విడిచిపెట్టింది (2:13; 4:12; 9:1). (3) గోమెరు తన ప్రేమ వేరొకరికి ఇచ్చినట్లు, ఇశ్రాయేలు తన ఆరాధనను అసత్యమైన అన్యవిగ్రహాలకు ఇచ్చింది (2:8, 13; 7:16; 13:1). (4) హోషేయ 1–3 నేపథ్యాన్ని బట్టి గోమెరు యొక్క వ్యభిచార తనం బట్టి హోషేయ ఆమెను విడనాడగా దేవుడు కూడ ఇశ్రాయేలు విషయంలో, "అది నా భార్య కాదు. నేను దాని పెనిమిటిని కాదు" అని అన్నాడు (2:3), అంటే దేవుడామెను విడనాడాడు. ఈ పదజాలం అష్షూరు చెరను గురించి చెప్తుంది. (5) హోషేయ ఇంకనూ గోమెరును ప్రేమించినట్లే, దేవుడు కూడా తన ప్రజలను ప్రేమించి వారు తిరిగి రావాలని కోరుకున్నాడు. (6) హోషేయ ఎంతో త్యాగం చేసి గోమెరును తిరిగి తెచ్చుకున్నాడు (3:2); అదేవిధంగా ఆయన ప్రజలు కూడా ఆయన ప్రేమను తిరస్కరించడం యొక్క ప్రతిఫలాన్ని అనుభవించిన తరువాత తిరిగి వచ్చారు (2:14, 15; 3:4, 5).[14]

## మన జీవితాల ద్వారా బోధించుట

హోషేయ ఒక వేశ్యను వివాహమాడాలని (1:2) మరియు ఆమె అతడ్ని వదిలి వెళ్లిపోయిన తరువాత తిరిగి తెచ్చుకోవాలని (3:1–3) దేవుడు నిర్దేశించాడు. దేవుని ప్రజల పట్ల ఆయనకున్న గొప్ప ప్రేమను చూపించేందుకు హోషేయ జీవితం సహాయపడుతుంది. అన్యదేవతలను ఆశ్రయించడం ద్వారా ఇశ్రాయేలు వేశ్య పాత్రను పోషించింది. తన ప్రజలకు పాఠాన్ని నేర్పించేందుకు హోషేయ జీవితం ఉపకరిస్తుంది. ఇదే విషయాన్ని అలెన్ జి. గుయెంథర్ తెలియజెస్తున్నాడు:

> ప్రవక్తే సందేశం అయ్యాడు. హోషేయ వివాహం, జీవితం ఇశ్రాయేలుకు ప్రత్యేక సందేశం. హోషేయ కథ అలంకార రూపకమైనది అయినా ఇది సత్యం. ఇది ఇశ్రాయేలులో దేవుని సంబంధాన్ని చూపిస్తుంది. అలాగే ఇది చెడిన సంబంధాన్ని చూపిస్తుంది. అలాగే ఇది చెడిన సంబంధాలనూ దృష్టిస్తుంది.[15]

ప్రజలకు పాఠాలుగా సందేశంగా ఉండేందుకు తమ జీవితాలను వినియోగించిన యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు వంటి ప్రవక్తలను పేర్కొన్న తరువాత గుయెంథర్ క్రొత్త నిబంధనలోనూ అటువంటి వారిని గూర్చి చెప్తున్నాడు,"అపొస్తలులు, సేవకుల జీవితాలు వాక్య సందేశాలుగా ఉన్నాయి. వారు కేవలం మాధ్యమం మాత్రమే కాదు. వారు విషయం కూడానూ."[16]

అదేవిధంగా క్రైస్తవులు దేవుని పరిచర్య అంటే ఏమిటో ఉపదేశించే విధంగా జీవించాలి. మనం ఈ చీకటి లోకంలో వెలుగుగా ప్రకాశించాలి (మత్తయి 5:14–16). అంటే మనల్ని చూస్తున్నవారు మన నుండి నేర్చుకోవాలి. క్రైస్తవ జీవితాలు ఎలా బోధనా ఉపకరణాలుగా ఉంటాయో పౌలు వివరిస్తున్నాడు – "మీరు నా వలన ఏవి నేర్చుకుని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో ఏది *చూచితిరో* అట్టి వాటిని చేయుడి. అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడైయుండును" (ఫిలిప్పియులకు 4:9; నొక్కి చెప్పింది నాది; చూడండి 1 తిమోతి 4:12).

ఇంకా చెప్పాలంటే ప్రతి ఒక్కరూ తమ జీవితం ద్వారా ఒక పాఠాన్ని బోధిస్తున్నారు. మీ జీవితం ఏం బోధిస్తుంది?

---

సూచనలు

[1]హోషేయ గ్రంథ ప్రారంభం ప్రత్యేకమైనది. ఆమోసువలె హోషేయ యూదా, ఇశ్రాయేలు రాజుల పేర్లు ప్రస్తాపించాడు. యెషయా, యిర్మీయా, మీకా మరియు జఫన్యాలు దక్షిణ రాజ్యపు రాజులనే ప్రస్తావించారు. అంటే వారి సందేశం ఎక్కువగా యూదా రాజ్యాన్నే ఉద్దేశించినది. అయితే హోషేయ; ఆమోసుల సందేశాలు ఎక్కువగా ఇశ్రాయేలు రాజ్యానికి చెందినవి. (David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989], 56.) [2]ప్రవక్త వేశ్యను వివాహమాడడం అన్న ఆజ్ఞ మనకు వింతగా ఉంటే, దేవుడు తన ప్రజలకు పాఠాలను నేర్పించేందుకు తన ప్రవక్తలకు ఎన్నో విభిన్న పనులు చేయించాడు. ఉదాహరణకు, యెహెజ్కేలును ఎడమ వైపు తిరిగి 390 రోజులు తిరిగి 40 రోజులు పడుకోమన్నాడు దేవుడు (యెహెజ్కేలు 4:4–8). యెహెజ్కేలు భార్య చనిపోయినప్పుడు ఆమె నిమిత్తం దుఃఖించవద్దన్నాడు (యెహెజ్కేలు 24:15–18). [3]ఉదాహరణకు ఒక వ్యాఖ్యానకర్త ఇలా వ్యాఖ్యానించాడు, "అలా అని దేవుడు ఇతర మతనాయకులను [యాజకులు గాకుండా] అపవిత్రులైన వారిని వివాహమాడమన్నాడు అని అలోచించడం వ్యర్థం" (Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets,* ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Re-

gency Reference Library, Zondervan Publishing House, 1985], 165). [4]John. T. Willis, *My Servants the Prophets*, vol. 1, The Way of Life Series (Abilene, Tex.: Biblical Research Press, 1971), 69; Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea,* Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1968), 433-36; G. Campbell Morgan, *Hosea: The Heart and Holiness of God* (London: Marshall, Morgan & Scott, 1948), 9; James Burton Coffman, *Commentary on the Minor Prophet*s, vol. 2, *Hosea, Obadiah, and Micah*, rev. ed. (Austin, Tex.: Firm Foundation Publishing House, 1986), 7, 17. [5]Homer Hailey, *A Commentary on the Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 128. [6]వేశ్యను వివాహమాడడం అన్నది తప్పు కాదు అన్న విషయం వేశ్యగానున్న రాహాబు (యెహోషువ 2; 6:17, 22, 23, 25) దావీదు వంశకర్తలలో ఒకనిని వివాహమాడడంలో కనబడుతుంది. అక్కడినుండే యేసు వచ్చాడు (మత్తయి 1:5). (Coffman, 17.) [7]*'Erets* అన్న హీబ్రూ పదం "ప్రదేశం"గా అనువదించబడింది. ఇక్కడ ప్రాధాన్యతను వివరిస్తూ రాజకీయ ప్రాంతం లేదా మరియు ప్రజలు ఉండే ప్రాంతాన్ని సూచిస్తుంది (Merrill F. Unger and William White, Jr., eds., *Nelson's Expository Dictionary of the Old Testament* [Nashville: Thomas Nelson Publishers, 1980], 216). [8]Jack P. Lewis, *The Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 26. ఈ పదం సానుకూల, వ్యతిరేక అక్షరంలో ఎందుకు వాడబడిందో ఈ రెండు అర్థాలు వివరిస్తాయి. [9]G. W. Van Beek, "Jezreel," in *The Interpreter's Dictionary of the Bible,* ed. George Arthur Buttrick (Nashvile: Abingdon, 1962), 2:906. అహాబు రాజ భవంతి ప్రక్కన యెజ్రెయేలులో నాబోతు ద్రాక్షతోట ఉంది (1 రాజులు 21:1). [10]K. Owen White, *Studies in Hosea: God's Incomparable Love* (Nashville: Convention Press, 1957), 21-22. 2:22లో ఈ పదం భిన్నంగా వాడబడింది.

[11]హోషేయ ప్రాథమికంగా ఇశ్రాయేలు రాజ్యానికే ప్రవక్త అయినా యూదా రాజ్యం గురించి కూడ మాట్లాడాడు. రెండు రాజ్యాల మధ్య తేడాను దేవుడు చెప్పాడు. ఒక దాన్ని (ఇశ్రాయేలు) నాశనం చేస్తారు మరోదాన్ని (యూదా) విమోచిస్తాడు. ఆ విమోచన దైవికమైనది (1:6, 7). [12]ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు రాజ్యం నాశనమైన తరువాత కూడ వారందరూ ఒక్క దేశంగానే పిలువబడ్డారు. దీనికి ఆధారం ఇక్కడ ఇయ్యబడింది. Derek Kidner, *The Message of Hosea: Love to the Loveless*, The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1981), 25-26. [13]ఈ వచనాల్లోకి వాగ్దానం యొక్క వాస్తవరూపం మనకు కనిపించదు. ఈ భేదం ఎందుకంటే, ఒక్కోసారి ప్రవక్తలు తమ ప్రవచనాలను అతివాస్తవ అలంకార భాషలో చెప్తుంటారు. 1:10; 2:23లోని భాషను తండ్రితో క్రైస్తవుల సంబంధాన్ని తెలియజేస్తూ పేతురు వాడాడు (1 పేతురు 2:10). [14]Willis, 69-70. [15]చూడండి 1 కొరింథీయులుకు 4:16; 11:1; 2 కొరింథీయులుకు 2:15; 3:1–5; ఫిలిప్పీయులకు 3:17; మరియు 1 థెస్సలోనియులకు 1:6. (Allen R. Guenther, *Hosea, Amos*, Believers Church Bible Commentary [Scottdale, Pa.: Herald Press, 1998], 50.) [16]Ibid., 50-51.